# 235

"దావీదు సమస్తమును సమకూర్చుకొనెను"

1సమూ 30:19

పల్లవి: కరుణించి తిరిగి - సమకూర్చు ప్రభువా
క్షమాపణ నిన్ను - వేడుచున్నాను

1. దావీదు రాజు దీనుడై వేడ
అవనిలో బొందిన - నష్టములన్నియు
దేవా నీవు - సమకూర్చితివే ॥కరుణించి॥

2. శత్రుసమూహపు - కుతంత్రములతో
బొత్తిగ నేను - నష్టపడితిని
మిత్రుడేసులో - సమకూర్చుము తండ్రీ॥కరుణించి॥

3. పసరు గొంగళి - చీడపురుగులు
నాశనము చేసిన - పంటను కూర్చుమా
యేసుప్రభూ - నిన్ను వేడుచున్నాను॥కరుణించి॥

4. ప్రేమ సంతోషా-నందములను
ప్రధాన యాజకా - పోగొట్టుకొంటిని
ప్రేమతో నీవు - సమకూర్చుమా॥కరుణించి॥

5. పాపపు విషముతో - నా పాత్ర నిండెను
ప్రభు యేసుండను - పిండిని కలుపుము
పాప మరణమును - తొలగించుమా॥కరుణించి॥

6. ఆత్మీయ సోమరి - తనములో నుండి
ఆత్మ నష్టముల - నెన్నియో బొందితి
ఆత్మ దేవా నీవు - సమకూర్చుమా॥కరుణించి॥

7. పాపము చేసి - పడియున్న చోటున్
ప్రాపుగ నీవు - జూపుమో ప్రభువా
కోపగించక నాపై - కృపజూపుమా॥కరుణించి॥